# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


## ఉక్రెయిన్‌లో భారతీయ విద్యార్థి మృతి



కీవ్, మార్చి 1:ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడుల్లో భారతీయ విద్యార్థి మృతి చెందాడు. పశ్చిమ ఉక్రెయిన్‌కు చెందిన ఖార్కివ్ నగరంపై మంగళవారం ఉదయం రష్యా ప్రయోగించిన బాంబు దాడుల్లో భారతీయ విద్యార్థి మృతి చెందాడు.

ఈ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి అరిందమ్ భాగ్చి ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, ఈ విషయంపై సానుభూతి తెలుపుతున్నామని భాగ్చి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మరోవైపు భారతీయ విద్యార్థులు కీవ్ నగరాన్ని వదిలి సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.


హైదరాబాద్ | బుధవారం 2-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 176 | పేజీలు:4 | వెల: రూ.1/-


## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



హైదరాబాద్, మార్చి 1: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే పరమ శివుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. వేకువ జామునుంచే భక్తులు దైవ దర్శనం కోసం ఆలయాలకు పోటెత్తారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## మే 6న తెరుచుకోనున్న కేదార్‌నాథ్ ఆలయం తలుపులు.. భక్తులకు అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 1:మహా శివరాత్రి సందర్భంగా కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకోనుంది. దీనికి సంబంధించి ఆలయ అధికారులు ఇవ్వాల కీలక ప్రకటన చేశారు. ఉఖిమత్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో తలుపు తెరిచే తేదీలను ప్రకటించారు. కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మే 6వ తేదీ నుంచి ఓపెన్ చేయనున్నారు. కాగా, భక్తులకు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా కేదార్‌నాథ్ డోలి మే 2వ తేదీన ఓంకారేశ్వర్ ఆలయం నుండి బయలుదేరుతుంది.

మే 2వ తేదీన ఓంకారేశ్వర్ ఆలయం నుండి డోలి బయలుదేరగా, మే 3వ తేదీన విశ్వనాథ్ టెంపుల్ గుప్తకాశీ నుండి బయలుదేరుతుంది. మే 4న ఫాటా నుంచి బయలుదేరి సోన్‌ప్రయాగ్ మీదుగా గౌరీకుండ్‌లో రాత్రి బస చేస్తారు. మే 5న గౌరీకుండ్ నుంచి బయలుదేరి జంగిల్‌చట్టి, లించోలి, రుద్ర పాయింట్ మీదుగా కేదార్‌నాథ్ చేరుకుంటుంది. కేదార్‌నాథ్ యాత్రకు సన్నాహాలు కూడా ప్రారంభమైనట్టు అధికారులు వెల్లడించారు.

## కీసరగుట్టలో ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్ ఫ్యామిలీ



రంగారెడ్డి, మార్చి 1:మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు.

కేటీఆర్ భార్య శైలిమ, కుమారుడు హిమాన్షు కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

ఆలయానికి వేకువజామునే వచ్చిన కేటీఆర్ కుటుంబ సభ్యులకు, మంత్రి మల్లారెడ్డికి అర్చకులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం శైలిమ, హిమాన్షు, మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు.

## వనదుర్గ మాతను దర్శించుకున్న మంత్రి తలసాని



సంగారెడ్డి మార్చి 1:రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏడుపాయల్లో వనదుర్గ మాతను దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర వైభవంగా జరుగుతుందన్నారు.

ఏడుపాయల దుర్గామాత దేవాలయంకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఏడుపాయలకు అనేక నిధులు కేటాయించారన్నారు. గత ప్రభుత్వాలు ఏడుపాయలను పూర్తిగా విస్మరించాయన్నారు. భక్తులకు సకల సదుపాయాలుండాలన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సౌజన్యంతో ఏడుపాయల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఏడాదికేడాది ఏడుపాయల అభివృద్ధి చెందుతుందన్నారు.


చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజం




[illegible]

(మార్చి 2 పుట్‌బాల్ ఆటగాడు ప్రాంజల్ భూమీజ్ పుట్టిన రోజు...)

–రాధశ్రీ

సెల్: 9494481210



నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజం


## విద్యార్థుల కోసం మోడీ కీలక ఆదేశాలు - రంగంలోకి ఎయిర్ ఫోర్స్

న్యూఢిల్లీ, మార్చి 1:ప్రధాని నరేంద్ర మోడీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉక్రెయిన్ నుంచి విద్యార్థులను ఇండియాకు ఇండియాకు తరలించేందుకు ఎయిర్ ఫోర్స్‌ను రంగంలోకి దించారు. ఉక్రెయిన్ నుంచి విద్యార్థుల తరలింపును వేగవంతం చేయాలని ఎయిర్ ఫోర్స్ కు ఆదేశాలు జారీ చేశారు. సీ–17 గ్లోబల్ మాస్టర్ విమానాల్లో విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

## కీవ్‌ను అత్యవసరంగా వదిలిపెట్టండి... భారతీయులకు ఇండియన్ ఎంబసీ ఆదేశం...

న్యూఢిల్లీ, మార్చి 1: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం తీవ్రతరమవుతున్న తరుణంలో కీవ్‌ను తక్షణమే వదిలిపెట్టాలని భారతీయులను ఆ నగరంలోని ఇండియన్ ఎంబసీ మంగళవారం కోరింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలనుబట్టి 64 కిలోమీటర్ల మేరకు రష్యా సైన్యాలు ఉక్రెయిన్ వైపు కదులుతున్నట్లు వెల్లడైన నేపథ్యంలో ఈ అడ్వయిజరీని ఇండియన్ ఎంబసీ ఇచ్చింది. ఇటీవలి వరకు ఇండియన్ ఎంబసీ జారీ చేసిన అడ్వయిజరీలలో "ప్రశాంతంగా, సురక్షితంగా ఉండండి" అని కోరుతూ ఉండేది. మంగళవారం జారీ చేసిన అడ్వయిజరీలో "విద్యార్థులు సహా భారతీయులంతా నేడు అత్యవసరంగా కీవ్ నగరాన్ని విడిచిపెట్టండి. ముఖ్యంగా అందుబాటులో ఉన్న రైళ్లు లేదా ఏదైనా ఇతర రవాణా సాధనాల ద్వారా కీవ్ నగరాన్ని వదిలి వెళ్ళండి" అని తెలిపింది.

'ఆపరేషన్ గంగ' పేరుతో ఉక్రెయిన్ నుంచి భారతీయులను విమానాల ద్వారా రప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కృషిలో భారత వాయు సేన కూడా పాలుపంచుకోవాలని మోదీ పిలుపునిచ్చినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ మంగళవారం తెలిపింది. వాయు సేన రంగంలోకి దిగితే తక్కువ సమయంలో ఎక్కువ మందిని తీసుకురావడానికి వీలవుతుందని ప్రభుత్వం భావిస్తోందని తెలిపింది. మరోవైపు మానవతావాద సాయాన్ని మరింత సమర్థవంతంగా అందజేయడానికి కూడా వీలవుతుందని భావిస్తున్నట్లు పేర్కొంది. 'ఆపరేషన్ గంగ' కోసం మంగళవారం నుంచే సీ–17 విమానాలను వాయు సేన నడిపే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలావుండగా, ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను తీసుకొచ్చేందుకు స్పైస్‌జెట్ ఓ ప్రత్యేక విమానాన్ని స్లొవేకియాకు మంగళవారం నడుపుతుంది. ఈ తరలింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్లొవేకియాకు వెళ్తారు.

## ప్రతి నిమిషానికి 700 పెండింగ్ చలాన్లు క్లియర్.. తొలి 8 గంటల్లో రూ. 1.77 కోట్లు జమ

హైదరాబాద్, మార్చి 1:తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్ చలాన్ల క్లియరెన్స్ ప్రారంభమైంది. వాహనాల పెండింగ్ చలాన్ డిస్కౌంట్‌కు విశేష స్పందన లభిస్తోంది. ప్రతి నిమిషానికి 700 పెండింగ్ చలాన్లను వాహనదారులు క్లియర్ చేస్తున్నారు. ఆన్‌లైన్, ఈ–చలాన్ వెబ్‌సైట్ ద్వారా పెండింగ్ చలాన్లను క్లియరెన్స్ చేస్తున్నారు. తొలి 8 గంటల్లో 1.77 లక్షల చలాన్లు చెల్లింపులు చేశారు. ఈ చలాన్ల చెల్లింపుల ద్వారా రూ. 1.77 కోట్లు జమ అయ్యాయి. ఈ చలాన్ల వెబ్‌సైట్ (ష్టబిబిజూబ://వఇష్ట్రజీశ్రీశ్రీజీని. బిబజూనీశ్రీతిఇవ. ఇనీల. తిని)లో ప్రత్యేక లింక్ అందుబాటులోకి వచ్చింది. ఈ నెలాఖరు వరకు ఈ అవకాశం ఉంటుందని పోలీసువర్గాలు తెలిపాయి.


ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై 75శాతం మాఫీ చేయగా.. 25శాతం చెల్లిస్తే సరిపోతుంది. ఆర్టీసీ బస్‌లకు 70శాతం, లైట్ మోటార్ వేహికిల్, హెవీ మోటార్ వాహనాలకు 50శాతం, తోపుడు బండ్లకు 75శాతం, నో మాస్క్ కేసుల్లో రూ.900 వరకు మాఫీ చేస్తున్నట్లు పేర్కొంది.

## బండి సంజయ్ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తారు: మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, మార్చి 1:: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర దండగ యాత్రని మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లోకి వెళ్తారని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెంచామని ప్రజలకు చెప్పేందుకు వెళ్తారా? అని నిలదీశారు. బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, యూపీలో ప్రజలను అడిగితే..వాళ్లే చెప్తారు బీజేపీ చెత్త పాలన గురించని మంత్రి ధ్వజమెత్తారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇక దేశంలో బీజేపీ ఆటలు సాగవని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు

## శివగంగా దేవాలయంలో సబితారెడ్డి పూజలు

రంగారెడ్డి, మార్చి 1:మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా పరమేశ్వరునికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ?నిబద్ధతకు, అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో, జాగరణలతో శివరాత్రి పండుగను హిందువులు జరుపుకుంటారని, సృష్టి లయకారునిగా శివున్ని భక్తి ప్రపత్తులతో కొలుచుకుంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ఆ మహాశివుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆ పరమేశ్వరుడిని వేడుకున్నారు.



## మిలిటరీ యూనిట్‌పై దాడి.. 70 మంది ఉక్రెయిన్ సైనికులు మృతి

న్యూఢిల్లీ, మార్చి 1:ఉక్రెయిన్‌లోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఒకిట్రికా నగరంలోని సైనిక స్థావరంపై రష్యా దాడి చేసింది. ఆ దాడిలో 70 మంది ఉక్రెయిన్ సైనికులు మృతిచెందారు. అయితే శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. సుమీ ప్రాంత అధికారి డిమిట్రో జివిస్టికీ పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. ఒకిట్రికా నగరంలోనే రష్యా సైనికుల మృతదేహాలు కూడా చెల్లాచెదురుగా పడి ఉన్నట్లు ఆయన చెప్పారు. ఆ మృతదేహాలను రెడ్‌క్రాస్‌కు అందిస్తున్నట్లు తెలిపారు. రాజధాని కీవ్, ఖర్కీవ్ మధ్య ఒకిట్రికా సిటీ ఉన్నది. నాలుగు అంతస్థుల భవనంలో ఉన్న సైనికులపై దాడి జరగడంతో వారంతా మరణించారు.



## ఉక్రెయిన్‌పై రష్యా వాక్యూమ్ బాంబు దాడి.. యుద్ధ నేరమన్న అమెరికా

న్యూఢిల్లీ, మార్చి 1:యుద్ధంలో ఉక్రెయిన్‌పై పట్టు సాధించేందుకు రష్యా ప్రమాదకర చర్యలకు దిగుతున్నది. ఉక్రెయిన్‌పై వాక్యూమ్ బాంబులతో దాడి చేస్తూ రష్యా విధ్వంసం సృష్టించిందని అమెరికాలోని ఉక్రెయిన్ రాయబార కార్యాలయంలో ఆరోపించింది. దీంతో ఉక్రెయిన్‌లోని పలు నగరాల్లో బాంబు దాడితో వేడి పెరిందని ఒక్సానా మార్కరోవా పేర్కొన్నారు. రష్యా ఇవాళ వాక్యూమ్ బాంబును ఉపయోగించారని, రష్యా ఉక్రెయిన్‌పై చేయాలనుకుంటున్న విధ్వంసం చాలా పెద్దదన్నారు.

ఇదిలా ఉండగా.. వాక్యూమ్ బాంబ్ లేదా థర్మోబారిక్ ఆయుధం అనేది చాలా విధ్వంసకరమైనది. బాంబ్ విస్ఫోటనం చెందిన సమయంలో అధిక ఉష్ణోగ్రత వెలువడుతుంది.

అయితే ఈ అధిక ఉష్ణోగ్రత కోసం చుట్టూ ఉన్న గాలి నుంచి ఆక్సిజన్‌ను పీల్చుకుంటుంది. సాధారణంగా సాంప్రదాయిక పేలుడు పదార్థం కంటే చాలా ఎక్కువ వ్యవధిలో పేలుడు తరంగాన్ని వెలువరిస్తుంది. మానవ శరీరాలను ఇవి చిన్నాభిన్నం చేయగలవు. అయితే ఉక్రెయిన్‌లో థర్మోబారిక్ ఆయుధాలు శనివారం ఉక్రెయిన్ సరిహద్దుకు సమీపంలో రష్యా థర్మోబారిక్ బహుళ రాకెట్ లాంచర్‌ను గుర్తించినట్లు సీఎన్ఎన్ నివేదించింది.

వాక్యూమ్ బాంబ్ వార్తలపై వైట్‌హౌస్ సెక్రెటరీ జెన్ ప్సాకీ స్పందించారు. తాను నివేదికలు చూశానని, రష్యా అలాంటి ఆయుధాలు ఉపయోగించినట్లు ఇంకా ధ్రువీకరణ కాలేదన్నారు.

అదే నిజమైతే అది యుద్ధ నేరం అవుతుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు వాటిని అంచనా వేయగలవని పేర్కొన్నారు. అయితే, ఇంతకు ముందు 2017లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఆఫ్ఘనిస్థాన్‌లోని వాక్యూమ్ బాంబ్‌ను వాడినట్లుగా అప్పట్లో వార్తలు వచ్చాయి.



## ఖార్కివ్ ప్రభుత్వ బిల్డింగ్‌పై మిస్సైల్ దాడి..

కీవ్: ఉక్రెయిన్‌లోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఖార్కివ్ నగరంపై రష్యా మిస్సైల్ దాడి చేసినట్లు సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. ఖార్కివ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్డింగ్‌పై ఈ దాడి జరిగింది. ఇవాళ ఉదయం ఈ దాడి జరిగినట్లు చెబుతున్నారు. నగరంలోని ఫ్రీడమ్ స్క్వేర్ వద్ద ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టార్గెట్ చేశారు. మిస్సైల్ దాడితో ఆ ప్రాంతంలో భారీ పేలుడు, మంట చెలరేగింది. సమీపంలో ఉన్న బిల్డింగ్, కార్ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. పేలుడు తర్వాత కార్లు, బిల్డింగ్ శిథిలాలు కనిపించాయి. ఉదయం 8 గంటలకు దాడి జరిగినట్లు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం లేదు. ఉక్రెయిన్‌లో రెండవ అతిపెద్ద నగరం ఖార్కివ్. ఆ నగరంలో సుమారు 16 లక్షల మంది జనాభా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.



## వెనుకబడ్డ రష్యా సేనలు.. పుతిన్ అసహనం.. ఇక కీవ్‌లో రక్తపాతమే

కీవ్, మార్చి 1:: ఉక్రెయిన్ ఆక్రమణకు వెళ్లిన రష్యాకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. దీంతో రష్యా వెనుకబడినట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. కీవ్ దిశగా రష్యా సేనలు భారీ సంఖ్యలో వెళ్తున్నా.. అక్కడ ఆ దేశ సైన్యానికి పరాభవం ఎదురయ్యే అవకాశాలు ఉన్నట్లు అమెరికా అంచనా వేస్తోంది. వేగం తగ్గిన రష్యా సైన్యం తీరు పట్ల కూడా పుతిన్ అసహనంతో ఉన్నట్లు కొన్ని వర్గాల ద్వారా వెల్లడైంది. సైనిక అధికారులు ఇస్తున్న సమాచారంతో పుతిన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఎన్‌బీసీ తన రిపోర్ట్‌లో పేర్కొన్నది. చాలా ఆవేశం, కోపంతో కింద స్థాయి సైనికాధికారులపై పుతిన్ విరుచుకుపడినట్లు అమెరికా ఇంటెలిజెన్స్ తన రిపోర్ట్‌లో చెప్పింది.

సాధారణంగా ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకునే పుతిన్.. తమ దేశ సైన్యం నత్తనడకను వెళ్తున్న తీరుపై ఆగ్రహంతో ఉన్నారు. ఒంటరిగా మారుతున్న పుతిన్‌కు.. తన సబార్డినేట్స్ తప్పుడు సమాచారం చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌లో జరుగుతున్న పరిణామాలపై పుతిన్‌కు అవగాహన ఉండదని భావిస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు.

తాము వేసుకున్న ప్రణాళిక కన్నా రష్యా దళాలు.. వెనుకబడి ఉన్నట్లు తేలిందని అమెరికా సేనేటర్ క్రిస్ మర్ఫీ అన్నారు. సెక్యూర్టీ బ్రీఫింగ్‌కు సంబంధించిన క్లాసిఫైడ్ సమాచారాన్ని ఆయన బయటపెట్టారు. రష్యా సైనిక సామాగ్రి, లాజిస్టిక్స్ అంశంలో విఫలమైనట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌కు సప్లయ్ లైన్స్ అన్నీ అనుకూలంగా ఉన్నాయని, కానీ రాబోయే రోజుల్లో కీవ్‌లో రష్యా తిష్టవేసే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఇక ఆ సమయంలో అక్కడ తీవ్ర రక్తపాతం తప్పదన్నారు. కీవ్ కోసం పోరు చాలా సుదీర్ఘంగా సాగుతుందని, పెను విధ్వంసం, రక్తపాతం అనివార్యమవుతుందన్నారు. ఉక్రేనియన్లు వీధి పోరాటాల కోసం ప్రిపేరవుతున్నట్లు మర్ఫీ తెలిపారు. మరో వైపు అమెరికాతో పాటు కూటమి దేశాలు పుతిన్ ఆస్తుల్ని సీజ్ చేసే ప్రక్రియలో మునిగాయి. ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే ఫండ్ కోసం బిల్లును పాస్ చేసేందుకు అమెరికా ప్రయత్నాలు మొదలుపెట్టింది.

## ఆపరేషన్ గంగ'తో సేఫ్.. క్షేమంగా భారత్ చేరిన 434 మంది భారతీయులు

న్యూఢిల్లీ, మార్చి 1:రష్యా– ఉక్రెయిన్ భీకర యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న భారతీయ విద్యార్థులను, పౌరులను స్వదేశానికి తీసుకొస్తున్నారు. 'ఆపరేషన్ గంగ'లో భాగంగా ఉక్రెయిన్ నుంచి యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాల్లో తరలిస్తున్నారు. ఇప్పటికే ఏడు విమానాల్లో 1,578 మందిని భారత్ ను తీసుకురాగా.. తాజా ఈ రోజు మధ్యాహ్నం మరో రెండు విమానాలు ఢిల్లీకి చేరుకున్నాయి. ఈ రెండు విమానాల్లో మొత్తం 434 మంది భారతీయులు ఉన్నారు. కాగా, ఉక్రెయిన్‌లోని చాలా మంది భారతీయ విద్యార్థులు సరిహద్దు చెక్‌పోస్టులు, హాస్టల్ బంకర్‌ల వద్ద చిక్కుకుపోయారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం - ఆహార వ్యర్థం అమానవీయం

అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్న వేద భూమి. మెతుకు విలువ తెలిసిన నేల. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం. నిరుపేదలకు రెండు పూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న దేశంలో ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం సోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61 శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26 శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13 శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహ వ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్ వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ "ఆహార వ్యర్థాల సూచిక-2021 (ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)" నివేదిక కూడా బహిర్గత పరిచింది.

ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో, ముఖ్యంగా కోవిడ్-19 కల్లోలం అనంతరం 3 బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్ వేస్టేజ్ జరగడం విచారకరం. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు ఏడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్ వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్ వేస్ట్ 59 కేజీలు (19.4 మిలియన్ టన్నులు), చైనాలో ఏడాదికి తలసరి ఫుడ్ వేస్ట్ 64 కేజీలు (91.6 మిలియన్ టన్నులు) ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచు పదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వ సాధారణంగా జరుగుతుంది. కాని కొన్ని సంపన్న గృహాలు, శుభకార్యాలు, విందు భోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్ బిన్ లేదా పెంటపాలు చేయడం నేర సమానమని గమనించాలి.

ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు/క్రిమి సంహారకాలు, ఆర్థిక వనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్ వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవ వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం, ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8 - 10 శాతం హరితగృహ వాయువులు (గ్రీన్‌హౌజ్ గ్యాసెస్) విడుదల అవుతున్నాయని విశ్లేషించారు. కోవిడ్-19 రికవరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహార వ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం/తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, రుచిగా వండు కోవడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్ట నివారణ సిద్ధిస్తాయని మరువరాదు.

ఆహార పదార్థ వ్యర్థాలను కట్టడి చేయుట ఫలితంగా మానవాళికే కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతో పాటుగా ఆహార భద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదా, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధి చెందిన ధనిక దేశాలతో (తలసరి వార్షిక వ్యర్థాలు 79 కెజీలు) పాటు అభివృద్ధి చెందుతున్న మధ్య-ఆదాయ (తలసరి 76 కేజీలు), అల్ప-ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, ర్వండాలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్/లెబనాన్/సౌధీ అరేబియాల్లో 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు, కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘానిస్తాన్‌లో 82 కేజీలు, భూటాన్/నేపాల్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి, ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్త పడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ఆహార వృధా నేరసమానమని, అదో ఘోర క్రియగా భావిద్దాం, భాధ్యతగా నడుచుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## కేతకి సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ బీబీ పాటిల్.



సంగారెడ్డి మార్చి 1 (నేటి నిజం ప్రతినిధి) మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బీబీ పాటిల్ కేతకి సంగమేశ్వర ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ గారు మాట్లాడుతు దక్షిణ కాశిగా ప్రసిద్ధి గాంచిన కేతకి సంగమేశ్వర అలయన్ని ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా దర్శించుకుంటాను అని ,ఈ ఏడు కుడా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి...ప్రజలందరూ సుఖ సంతోషాలత ఉండాలని ప్రార్తించినట్లు తెలిపారు ....ఈ కార్యక్రమంలొ సిడిసి ఛైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ గంగా కార్యక్రమ ఉన్నతస్థాయి సమీక్షకు అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మార్చి 1:ఉక్రెయిన్ లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు జరుగుతున్న కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు రెండో రోజు తన అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఉక్రెయిన్ లోని భారతీయులందరూ క్షేమంగా, సురక్షితంగా ఉండేలా చూసేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిరంతరాయంగా కృషి చేస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు.

తన తరఫున ప్రత్యేక ప్రతినిధులుగా వివిధ దేశాలకు నలుగురు సీనియర్ మంరతులు వెళ్లడం, ఉక్రెయిన్ లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువచ్చే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. దీనిని బట్టి ఈ అంశానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలియజెబుతున్నదని ఆయన అన్నారు.

ఉక్రెయిన్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మానవతా సహాయం కింద ఉక్రెయిన్ సరిహద్దులకు రేపు తొలివిడత సహాయ సామగ్రిని పంపడం జరుగుతుందని ప్రధానమంత్రి చెప్పారు.

వసుదైక కుటుంబకమ్ అన్న భారతీయ విధానం స్ఫూర్తి వెలుగులో , ఉక్రెయిన్ లో చిక్కుకుపోయిన పొరుగుదేశాల వారు, అభివృద్ధి చెందుతున్న దేశాలవారికి ఇండియా సహాయం చేస్తుందని, అలాంటివారు సహాయం పొందవచ్చని తెలిపారు.

## రొమేనియా ప్రధాని గౌరవనీయ నికోలే లోనెల్ సియుకాతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ, మార్చి 1:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ రొమేనియా ప్రధాని గౌరవనీయ నికోలే లోనెల్ సియుకాతో ఫోన్‌లో సంభాషించారు. ఉక్రెయిన్ నుంచి కొన్ని రోజులుగా భారత పౌరులను తరలించడంలో రొమేనియా సహకారంపై ఈ సందర్భంగా గౌరవనీయ నికోలే లోనెల్ సియుకాకు ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపారు. భారత పౌరులను వీసాలు లేకుండా తమ దేశంలో ప్రవేశించేందుకు రొమేనియా ఉదారంగా అనుమతించడాన్ని ప్రశంసించారు. అంతేకాకుండా భారత్ నుంచి ప్రత్యేక తరలింపు విమానాలను అనుమతించడంలోనూ రొమేనియా చూపిన ఔదార్యాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.

రాబోయే రోజులలో రొమేనియాలోని స్థానిక అధికారులతో సమన్వయంతో భారత పౌరుల తరలింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు తన ప్రత్యేక ప్రతినిధిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం.సింధియాను నియమించినట్లు కూడా ప్రధాని శ్రీ సియుకాకు తెలియజేశారు.

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న హింస, మానవతా సంక్షోభంపై ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శత్రుభావాన్ని విడనాడి, చర్చలవైపు తిరిగి దృష్టి మళ్లించాలని పలుమార్లు భారత్ చేసిన విజ్ఞప్తిని పునరుద్ఘాటించారు. దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించడంలోగల ప్రాధాన్యాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ నొక్కిచెప్పారు.

## బాబ్లీ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

నిజామాబాద్, మార్చి 1: మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి దిగువ తెలంగాణకు మహారాష్ట్ర, తెలంగాణ ఉభయ రాష్ట్రాల అధికారులు నీటిని విడుదల చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తారీఖున తాగునీటి అవసరాల నిమిత్తం 0.6 టీఎంసీ నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా మంగళవారం దిగువకు నీళ్లను వదిలారు. కార్యక్రమంలో కేంద్ర జల సంఘం నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, నాందేడ్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ం.ా అప్త్రనీబీణజీశ్రీవ , శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుకుమార్ పాల్గొన్నారు.



## పిఎమ్ గతిశక్తి జాతీయ మాస్టర్ ప్రణాళిక రవాణా ఖర్చును జిడిపి లో 7-8%

న్యూఢిల్లీ, మార్చి 1:అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) ఈరోజు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన "పీఎం గతిశక్తి: వేగవంతమైన ఆర్థిక వృద్ధి కోసం సినర్జీని సృష్టించడం"పై వెబ్‌నార్ ముగింపు సెషన్‌లో ఆయన ప్రసంగించారు. 850 మంది పాల్గొనేవారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు, విద్యావేత్తలు పరిశ్రమల ప్రతినిధులు వెబ్‌నార్ సమయంలో భారతదేశం లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంపొందించే వ్యూహాన్ని చర్చించి, రూపొందించారు.

వెబ్‌నార్ ప్రారంభ సమావేశంలో ప్రసంగించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ పీయూష్ గోయల్, వాటాదారుల కోసం ప్రధానమంత్రి గతిశక్తిని సమర్థంగా పూర్తి అధికారాన్ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వ 'ప్రయత్నానికి' వెబ్‌నార్ 'గతి' (వేగాన్ని) ఇస్తుందని అన్నారు. అందులో 'సబ్కా ప్రయాస్'. గతిశక్తి కోసం ప్రధాన మంత్రి సమగ్ర దృక్పథాన్ని ప్రస్తావిస్తూ, శ్రీ గోయల్ మాట్లాడుతూ, గతిశక్తి మౌలిక సదుపాయాల ప్రణాళికకు 'దేశం మొత్తంగా ఒక విధానాన్ని' ఊహించిందని అన్నారు.

దశాబ్దాలుగా భారతదేశం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వెనుకబడి ఉందని శ్రీ గోయల్ విచారం వ్యక్తం చేశారు. సృష్టించబడిన మౌలిక సదుపాయాలు ముక్కలు ముక్కలుగా నిర్మితమయ్యాయి. కేంద్రం, రాష్ట్రాలు స్థానిక సంస్థల మధ్య పూర్తిగా సమన్వయం లేకపోవడం వల్ల అంతరాలతో అసమాన అభివృద్ధి ఏర్పడిందని ఆయన అన్నారు. పారిశ్రామిక సమూహాల అవసరాలకు అనుగుణంగా ఓడరేవులు, విద్యుత్, నీరు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, రైలు, రోడ్డు, సాధారణ సంపన్నుల ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ప్యాకేజింగ్ సౌకర్యాలు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయడానికి రాష్ట్రాలు కేంద్ర సంస్థలకు గతిశక్తి సహాయం చేస్తుందని ఆయన అన్నారు. గతిశక్తితో నిరంతరం నిమగ్నమవ్వాలని దాని అద్భుతమైన సామర్థ్యాన్ని సాధ్యమైనంత ఉత్తమంగా ఉపయోగించుకోవాలని భాగస్వాములకు పిలుపునిచ్చారు.

మౌలిక సదుపాయాల విషయానికి వస్తే తప్పులను సరిదిద్దడం చాలా కష్టమని మంత్రి అభిప్రాయపడ్డారు సమయం ఆలస్యం తరచుగా ప్రాజెక్టులను పాతవి, అసంబద్ధమైనవిగా చేస్తుంది. స్థూల ప్రణాళికకు, సూక్ష్మ అమలుకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసమే సమస్యకు మూలకారణమని ఆయన అన్నారు. నిర్ణయం తీసుకోవడంలో సిలోస్ విధానం కారణంగా, బడ్జెట్ వృధా అవుతుందని, మౌలిక సదుపాయాలు శక్తి గుణకం వలె పెరగకుండా ఎక్కువ సందర్భాల్లో విలువను కోల్పోతున్నామని ఆయన అన్నారు.

'ప్రగతి కోసం పని, ప్రగతి కోసం సంపద, ప్రగతికి ప్రణాళిక ప్రగతికి ప్రాధాన్యత' అనే ప్రధాన మంత్రి మంత్రం ద్వారా మార్గనిర్దేశం చెందిందని, ప్రతి స్థాయిలో కేంద్రం రాష్ట్రాల మధ్య సమన్వయం సమన్వయాన్ని పెంచాలని గతిశక్తి ఆకాంక్షించిందని శ్రీ గోయల్ చెప్పారు. ప్రధానమంత్రి గతిశక్తి 7 పురోగతి వాహకాలతో ఆర్థిక వ్యవస్థ దేశాన్ని వేగవంతం చేయాలని సంకల్పించింది. అవి రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, సామూహిక రవాణా, జలమార్గాలు ఇతర రవాణామౌలిక సదుపాయాలని ఆయన తెలిపారు.

జీవిత సరళీకరణతో పాటు సరళ వ్యాపార మార్గాలను మెరుగుపరచడానికి రేపటి మౌలికావసరాలనును నిర్మించడంలో గతిశక్తి సహాయం చేస్తుందని శ్రీ గోయల్ చెప్పారు. ఇది ప్రైవేట్ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ సద్గుణ చక్రాన్ని వేగవంతం చేస్తుంది పురోగమన ప్రభావాన్ని కలిగి ఉంటుంది, అన్నారాయన.

గతిశక్తికి జీవం పోయడంలో ఃమొండ-ఔ శాస్త్రవేత్తలు కృషి చేసినందుకు ఆయన ప్రశంసించారు మాస్టర్ ప్లాన్‌ను ట్రాక్‌లో ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు ఆఖఎమెని అభినందించారు. ఃమొండ-ఔ (భాస్కరాచార్య ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియోఇన్ఫర్మేటిక్స్) చే అభివృద్ధి చెందిన జాతీయ బృహత్ ప్రణాళిక పోర్టల్ ఒక డైనమిక్ ప్లాట్‌ఫారమ్ అని గమనించవచ్చు. ఇది ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాధనాలు, డైనమిక్ డ్యాష్‌బోర్డ్ లు, నివేదికలు మొదలైన వాటితో కూడిన డిజిటల్ బృహత్ ప్రణాళిక సాధనం. ఇది భారతదేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై స్థూల దృష్టిని అందిస్తుంది.

మౌలిక సదుపాయాల పెట్టుబడులను పెంచడం ప్రభుత్వ ప్రైవేట్ రంగాల ద్వారా సరఫరా వైపు ఇన్‌ఫ్రా ఫైనాన్సింగ్‌ను ప్రారంభించడం మనం లక్ష్యంగా పెట్టుకోవాలని గమనించిన మంత్రి, తక్కువ వ్యాజ్యాల పరిధితో తెలివిగా రాయితీ ఒప్పందాలను సిద్ధం చేయడానికి ముందుకు రావడానికి ప్రాజెక్ట్ లకు ఆచరణీయ ఆర్థిక నమూనాల అవసరం ఉందని అన్నారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి దీర్ఘకాలిక తక్కువ ఖర్చుతో కూడిన ఒప్పందాల కోసం ఎంపికలు అవసరమౌతాయి.

డేటా షేరింగ్ లాజిస్టిక్స్ రంగాన్ని పెంపొందించడం కోసం విద్యారంగం, పరిశ్రమ ప్రభుత్వం అంతటా బహుళ-స్టేక్ హోల్డర్ల సహకారం కోసం శ్రీ గోయల్ పిలుపునిచ్చారు. భూమి, పర్యావరణం, అటవీ తదితరాల కోసం త్వరితగతిన అనుమతుల కోసం వివిధ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని ఆయన కోరారు.

'సాగర్ మంథన్' పౌరాణిక కథాంశం నేపథ్యంలో వెబ్‌నార్‌ను పోల్చిన మంత్రి, వెబ్‌నార్ అనేక కొత్త ఆలోచనలను 'చిలుకు' తుందని, అవి త్వరలో కార్యరూపం దాల్చుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను ప్రస్తావిస్తూ శ్రీ పీయూష్ గోయల్ "మన చరిత్రలో ఈ క్లిష్ట తరుణంలో, మనమందరం సమిష్టిగా మనం మరింత అభివృద్ధి చెందగల మార్గాల గురించి ఆలోచించాలి మనల్ని మనం ప్రశ్నించుకోవాలి- ఈ రోజు నేను దేశం కోసం ఏమి చేయగలను? అది తరాలకు ఉపయోగపడుతుందా?" అని బేరీజు వేసుకోవాలన్నారు

పీఎం గతిశక్తి ఒక సాధనమని, దీనిని సాధ్యమైనంత వరకు ఉపయోగించినట్లయితే, 'అమృత్ కాల్'లో భారతదేశాన్ని అజేయశక్తిగా మారుస్తుందని శ్రీ గోయల్ అన్నారు. ఖఠ గతిశక్తి మన నిజమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది ఆత్మనిర్భర్ భారత్ మన పౌరులకు మెరుగైన భవిష్యత్తును సృష్టించేందుకు సాంకేతికతతో ఎలా నిమగ్నమై ఉందో ప్రపంచానికి చూపుతుంది.

అంతకుముందు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేశారు . ఐదు ఉప సమూహాలు గతి శక్తి అమలుకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించాయి. శ్రీ అనురాగ్ జైన్, ఆఖఎమి, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సమగ్ర ప్రణాళిక, సమయ పరిమితి అమలు కొత్త దృక్పథాన్ని పరిచయం చేయడానికి 'దేశం మొత్తం ఒకే విధానం' అనే అంశంపై విభాగానికి నాయకత్వం వహించారు. 'కోఆపరేటివ్ ఫెడరలిజం అండ్ ఎన్‌హాన్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అనే అంశంపై జరిగిన రెండవ విభాగానికి వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆఖఎమలో లాజిస్టిక్స్/రవాణా ప్రత్యేక కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా నాయకత్వం వహించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఓనీఖీఊ), శ్రీ గిరిధర్ అరమనే నేతృత్వంలో 'ఎనేబుల్స్ ఆఫ్ లాజిస్టిక్స్ ఎఫిషియెన్సీ' అనే అంశంపై సాగరమాల, పర్వతమాలతోపాటు పీఎం గతిశక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్స్ తో పాటు జాతీయ ఎక్స్ ప్రెస్‌వే మాస్టర్ ప్లాన్‌పై దృష్టి సారించారు. 'లాజిస్టిక్స్ వర్క్ ఫోర్స్ స్ట్రాటజీ- నైపుణ్యం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం' అనే అంశంపై జరిగిన విభాగానికి స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఓూఆఇ) మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్ నాయకత్వం వహించారు. చివరి సెషన్‌కు నీతి ఆయోగ్ అఇూ శ్రీ అమితాబ్ కాంత్ నాయకత్వం వహించారు, 'ఐఎఖ-భారత రవాణా వ్యవస్థ- విప్లవాత్మక అభివృద్ధి పథం' అనే శీర్షిక పెట్టారు.

## 2013-14 నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులు 88% పెరిగాయి.

న్యూఢిల్లీ, మార్చి 1:భారతదేశ ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతి 2013-14లో యూఎస్‌డీ 6600 మిలియన్ల నుండి 2021-22 నాటికి యూఎస్‌డీ 12,400 మిలియన్లకు అంటే దాదాపు 88% పెరిగింది. మొబైల్ ఫోన్లు, ఐటీ హార్డ్‌వేర్ (ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు), కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ (టీవీ మరియు ఆడియో), పారిశ్రామిక ఎలక్ట్రానిక్స్ మరియు ఆటో ఎలక్ట్రానిక్స్ ఈ రంగంలో కీలక ఎగుమతులుగా ఉన్నాయి.

నేషనల్ పాలసీ ఆన్ ఎలక్ట్రానిక్స్ 2019 (ఎన్‌పీఈ 2019) దేశంలోని ప్రధాన భాగాలను అభివృద్ధి చేయడానికి మరియు పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా పోటీ పడేందుకు వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ (ఈఎస్‌డీఎం)కి గ్లోబల్ హబ్‌గా భారతదేశాన్ని నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా లార్జ్ స్కేల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (పిఎల్ఐ), ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మరియు సెమికండక్టర్స్ (ఎస్పీఈసీఎస్) తయారీని ప్రోత్సహించే పథకం, సవరించిన ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ల కోసం ఐటీపీసీ స్కీమ్ (ఈఎంసీ 2.0) లింక్డ్ ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రోత్సాహాన్ని అందించడానికి మరియు అవసరమైన పర్యావరణ వ్యవస్థను స్థాపించడానికి హార్డ్‌వేర్ ప్రవేశపెట్టబడింది.

ఎగుమతుల్లో భారతదేశం స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. భారతదేశ సరుకుల ఎగుమతి జనవరి 2021లో యూఎస్‌డీ 27.54 బిలియన్లు ఉండగా అది జనవరి 2022లో 23.69% పెరిగి యూఎస్‌డీ 34.06 బిలియన్లకు చేరిందని గమనించవచ్చు; జనవరి 2020లో యూఎస్‌డీ 25.85 బిలియన్ల కంటే 31.75% పెరుగుదలను నమోదు చేసింది.

2021-22 (ఏప్రిల్-జనవరి)లో భారతదేశ సరుకుల ఎగుమతి 2020-21 (ఏప్రిల్-జనవరి)లో యూఎస్‌డీ 228.9 బిలియన్ల కంటే 46.53% పెరిగి యూఎస్‌డి 335.44 బిలియన్లకు చేరుకుంది; 2019-20 (ఏప్రిల్-జనవరి)లో యూఎస్‌డి 264.13 బిలియన్ల కంటే 27.0% పెరుగుదలను సూచిస్తుంది.

ఎగుమతులను పెంచేందుకు ప్రభుత్వం అనేక చురుకైన చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా మహమ్మారి సమయంలో ఎగుమతి రంగం ఎదుర్కొంటున్న అడ్డంకులు, అవాంతరాలు మరియు అవరోధాలను తొలగించడంలో సహాయపడటానికి ఎక్స్‌పోర్ట్ మానిటరింగ్ డెస్క్ ఏర్పాటు చేయబడింది.

రిడెండెన్సీలు మరియు కాలం చెల్లిన నిబంధనలను తొలగించడానికి వాణిజ్య శాఖ ఆధ్వర్యంలోని వివిధ చట్టాలు సమీక్షించబడుతున్నాయి. అనేక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు గొప్ప శక్తితో కొనసాగిస్తున్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఓడీఓపీ) వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశంలోని ప్రతి జిల్లాను ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. వివిధ ఎగుమతిదారుల ఆధారిత పథకాల ద్వారా ఎగుమతిదారులకు మద్దతు కూడా అందించబడుతోంది. హేతుబద్ధీకరణ మరియు డీక్రిమినలైజేషన్ ద్వారా సమ్మతి భారాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అనేక కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి.

ఎగుమతిదారులకు లైసెన్సింగ్ అందించడానికి మరియు వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి ఐటీ ఆధారిత ప్లాట్‌ఫారమ్ పనిలో ఉంది. విశ్వసనీయ సరఫరాదారుగా భారతదేశం యొక్క గ్లోబల్ స్టాండింగ్‌ను మెరుగుపరచడానికి భారత ఎగుమతుల బ్రాండింగ్ విలువను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది మరియు ప్రపంచ విలువ గొలుసుతో దేశాన్ని సమం చేయడానికి చురుకైన చర్యలు చేపట్టడం జరిగింది.

## చేనేత వస్త్ర ప్రదర్శనని ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్, మార్చి 1:చేనేత వస్త్రాలను ధరించి ..చేనేత కార్మికులకు ప్రోత్సాహకం అందించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కోర్టు చౌరస్తా వద్దగల శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో చేనేత , జౌళీ శాఖ కరీంనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం 40 స్టాళ్లలో ఏర్పాటుచేసిన రాష్ట్ర చేనేత సహకార సంఘాల ఉత్పత్తుల వస్త్రాలను, 20 స్టాళ్లలో ఏర్పాటుచేసిన ఇతర రాష్ట్రాల చేనేత వస్త్రాలను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ..చేనేతకు చేయూత నిచ్చేందుకు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని అన్నారు.చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## పడవ ప్రమాదంలో 14 మృతదేహాల వెలికితీత



న్యూఢిల్లీ, మార్చి 1:ఝార్ఖండ్ జామ్‌తాడా జిల్లాలో ఫిబ్రవరి 24 సాయంత్రం 6 గంటలకు బరాకర్ నదిలో జామ్‌తాడా నుంచి నిర్సాకు వెళ్తుండగా పడవ బోల్తా పడింది. బరాకర్ నది పడవ ప్రమాదంలో గల్లంతైన 14 మంది మృతదేహాలను జాతీయ విపత్తు నిర్వహణ దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) వెలికితీసింది. ఐదు రోజుల పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్ జరిపింది. మృతదేహాలను గుర్తించి, పోర్టుమార్టం చేసిన అనంతరం వారి బంధువులకు అప్పగించారు. బలమైన ఈదురు గాలులు, వర్షం, తుపాను ఈ ప్రమాదానికి కారణమని సమాచారం. పడవలో ఉన్నవారంతా కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారలేనని తెలుస్తోంది. పడవలో ఉన్న నలుగురు ఎలాగోలా తమ ప్రాణాలు కాపాడుకోగా, 14 మంది నీటిలో మునిగిపోయారు. అప్పటి నుంచి పట్నా, రాంచీ ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలను కొనసాగించాయి. ఎట్టకేలకు 14మంది మృతదేహాలను వెలికితీశారు.

## రాజ్ భవన్‌కు కాషాయ రంగు.. బీజేపీకి అర్హతలేదన్న మంత్రి హరీష్




హైదరాబాద్, మార్చి 1:బీజేపీ నేతలపై మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఫైర్ అయ్యారు. మహిళ అయినందుకే గవర్నర్ ను బడ్జెట్ సమావేశాల్లో ప్రసంగించడానికి ఆహ్వానించలేదని బీజేపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. ప్రధాని మోడీ పీఎం కాగానే గుజరాత్ గవర్నర్ కమల బెణివాల్ ను డిస్మిస్ చేశారని గుర్తు చేశారు. రాజ్ భవన్ కు కాషాయం రంగుపూసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని మంత్రి హరీష్ రావు అన్నారు. టీఆరెస్ ఆరిపోయే దీపం కాదు- దేశానికి దారి చూపే కాగడ అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎప్పటికీ వెలగని దీపం బీజేపీ అని విమర్శించారు. అవగహన రహిత్యంతో బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతల వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గవర్నర్ మహిళ కాబట్టే అవమానిస్తున్నారని బీజేపీ నేతలు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అస్సాం సీఎం హేమంతబిస్వ శర్మ మాతృమూర్తులపై చేసిన వాఖ్యలను సమర్ధించిన బండి సంజయ్ కి మహిళల గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీని గవర్నర్ ను అడ్డుపెట్టుకుని ఇబ్బంది పెడుతుంది బీజేపీ కాదా ? అని నిలదీశారు. గవర్నర్ ను అవమానించే ఉద్దేశ్యం తమకు లేదన్న మంత్రి హరీష్.. మహిళ పేరుతో బీజేపీ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. బీటీ బచావో,బేటీ పడావో ప్రోగాంకు కేటాయించిన నిధులలో 80శాతం మోడీ ప్రచారానికి ఖర్చు పెట్టారని ఆరోపించారు. ఇది ఆడ పిల్లల మీద బీజేపీకి ఉన్న గౌరవం అని ఎద్దేవా చేశారు.

రాజ్ భవన్ కు కాషాయ రంగు ఎందుకు వేస్తున్నారని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రాజ్ భవన్ కు బీజేపీకి ఎం సంబందం అని నిలదీశారు. ఏదైనా ఉంటే గవర్నర్ కు ప్రభుత్వం వివరణ ఇస్తుందన్నారు. ప్రోరోగ్ కానీ అసెంబ్లీ కొత్త సెషన్ కాదన్నారు. బీజేపీ బుల్డోజ్ చేసే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. మోడీ పాకిస్థాన్ ప్రధానమంత్రి తల్లి కాళ్ళు మొక్కితే దేశ భక్తి.. మేము కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తే దేశం ద్రోహం ఎలా అవుతుందని అడిగారు. బండి సంజయ్ రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోవాలని హితవు పలికారు. సంజయ్ ముందు నీ పార్టీని చక్కదిద్దుకో..నీ పార్టీలో రహస్య మీటింగ్ లు జరుగుతున్నాయని సూచించారు. తమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. బీజేపీ మత రాజకీయాలు చేయాలనుకుంటుందని, అది తెలంగాణలో సాధ్యం కాదని స్పష్టం చేశారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని దేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాను బీజేపీ కూలగొట్టిందని ఆరోపించారు. తెలంగాణ పథకాలు అమలు చేయాలని ఇతర రాష్ట్ర రైతులు అక్కడి ప్రభంత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. చిన్న చిన్న విషయాలకు రాద్ధాంతం సరికాదన్నారు. ప్రోరోగ్ కాలేదు కనుకే గవర్నర్ ను పిలువ లేదన్నారు. దేశ భక్తి గురించి మాకు బీజేపీ చెప్పనవసరం లేదని మంత్రి హరీష్ రావు తేల్చి చెప్పారు.

# చెరువుగట్టు ఆలయంలో సీఎస్ సోమేష్ కుమార్ ప్రత్యేక పూజలు



నల్లగొండ, మార్చి 1:: మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. హైదరాబాద్ నుంచి నేరుగా సోమేష్ కుమార్ చెర్వుగట్టు ఆలయానికి చేరుకున్నారు. అక్కడ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ రెమా రాజేశ్వరి, ఆలయ చైర్మన్ మేకల అరుణ, ప్రధాన అర్చకుడు రామలింగేశ్వరశర్మ సోమేస్ కుమార్ కుటుంబానికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.

# పర్యాటక ప్రాంతంగా పాలకుర్తి: మంత్రి ఎర్రబెల్లి



వరంగల్,మార్చి 1:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తిలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అంతకు ముందు ఆలయ మర్యాదలతో అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెరల్లో ఇప్పటికే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

# ఏపీలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

అమరావతి, మార్చి 1: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శివాలయాల్లో సందడి నెలకొన్నది. రాష్ట్రంలోని ప్రధాన శైవక్షేత్రమైన శ్రీశైలంలో భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతోపాటు పరిసర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అమరావతిలోని అమరేశ్వర దేవాలయం ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నది. మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారుజాము నుంచే కృష్ణానది తీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. బాలచాముండిక సమేతంగా అమరేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

కర్నూలు జిల్లాలోని ప్రముఖ శివక్షేత్రమైన శ్రీశైలం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. మహా శివరాత్రి సందర్భంగా తెలుగు రాష్ట్రాలతోపాటు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శివభక్తులు పుణ్యస్నానాలు ఆచరించి భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. తొలుత అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం నందివాహన సేవ నిర్వహించనున్నారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి అమ్మవారిని కిరీటం అలంకరిస్తారు. అనంతరం 12 గంటలకు పరమేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కల్యాణోత్సవం జరుపుతారు.

మహా శివరాత్రి వేడుకల సందర్భంగా శ్రీశైలంలో పాగాలంకరణకు ప్రత్యేక విశిష్టత ఉన్నది. శైవక్షేత్రాల్లో మరెక్కడా జరగని విధంగా విశిష్టసేవ శ్రీశైలజ్యోతిర్లింగమూర్తికి మూడు తరాలుగా చేపడుతున్నారు. ప్రకాశం జిల్లా హస్తినాపురానికి చెందిన పృధ్వీ వెంకటేశ్వర్లు అనే చేనేత కుటుంబం మూడు తరాలుగా శ్రీశైల మల్లన్నకు తలపాగాను అలంకరిస్తున్నది. ఏడాదిపాటు దీక్షలో ఉండి రోజుకు ఒక మూర చొప్పున 365 రోజులు పాగా వస్త్రాన్ని నేస్తారు. స్వామివారి కల్యాణం సందర్భంగా అలంకరించేందుకు పృధ్వీ వెంకటేశ్వర్లు కుటుంబం ఈ తలపాగాను సోమవారం నాడు ఆలయం అధికారులకు అందజేశారు.

మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. త్రికోటేశ్వర స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం శివకల్యాణం నిర్వహిస్తారు. శ్రీ త్రికోటేశ్వర స్వామివారికి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు





# మార్చి 1 నుండి 8 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారాన్ని జరుపుకోనున్న మహిళా & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 1:మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారాన్ని 1 మార్చి, 2022 నుండి 8 వరకు 'ఐకానిక్‌వీక్'గా జరుపుకుంటుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం వారం రోజుల పాటు జరుపుకునే వేడుకల్లో భాగంగా, మహిళల భద్రత మరియు సాధికారతకు సంబంధించిన వివిధ థీమ్‌లను కవర్ చేస్తూ మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు మరియు సోషల్ మీడియా ప్రచారాలను నిర్వహిస్తుంది. జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలు మరియు నిపుణుల భాగస్వామ్యంతో ఈవెంట్‌లు నిర్వహించబడతాయి.మహిళలు మరియు పిల్లలతో పాటు వారి రక్షణ మరియు సాధికారత కోసం నేరుగా పనిచేసే సిబ్బందితో చురుకైన భాగస్వామ్యంతో ఈ ప్రణాళిక రూపొందించబడింది. మహిళల భద్రత మరియు భద్రతపై అవగాహన కల్పించేందుకు బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సహకారంతో ఈ వేడుక రేపు అంటే మార్చి 1న ప్రారంభమవుతుంది. ఈ రోజున, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) దాని వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటుంది. ఈ ఈవెంట్‌లో పిల్లలపై దృష్టి కేంద్రీకరించబడుతుంది, ఇందులో పిల్లల ప్రదర్శన ప్రదర్శించబడుతుంది మరియు పిల్లలను ఎర్రకోట యొక్క గైడెడ్ టూర్‌కు తీసుకువెళతారు.

ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడంలో వన్ స్టాప్ సెంటర్లు (ఓఎస్‌సి) పోషించే పాత్రపై మార్చి 2వ తేదీన జరిగే కార్యక్రమంపై దృష్టి ఉంటుంది. మంత్రిత్వ శాఖ నిమ్హాన్స్ సహకారంతో స్త్రీ మనోరక్ష ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. ఈ ప్రాజెక్ట్ మానసిక సామాజిక శ్రేయస్సును నొక్కి చెబుతుంది మరియు భారతదేశంలోని మహిళల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రొసీడింగ్స్‌లో భాగంగా నాలా కౌన్సెలర్‌ల కోసం అధునాతన శిక్షణ కోర్సు కూడా ప్రారంభించబడుతుంది. ఈ ఈవెంట్ తరువాత, ఓసీఐఆఅమరియు బెంగాల యొక్క జాయింట్ వెంచర్ వన్ స్టాప్ సెంటర్ల సామర్థ్యం పెంపుదల కోసం సంప్రదింపుల సమ్మేళనం నిర్వహించబడుతుంది.

3 మార్చి 2022న, వేడుక యొక్క థీమ్ 'రేపటి మహిళలు'. గాజుల్లో యువతులు - అవకాశాలు, సవాళ్లు మరియు పరిష్కారాల వంటి అంశంపై ప్యానెల్ చర్చ ఉంటుంది.ఆ తర్వాత కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రితో ఆర్థిక అక్షరాస్యతపై ఫైర్‌సైడ్ చాట్ ఉంటుంది. 2022 మార్చి 4 మరియు 5 తేదీలలో, బాలల హక్కులకు సంబంధించిన సమకాలీన సమస్యలపై రాష్ట్ర కమిషన్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎస్‌సిపిసిఆర్‌లు)తో రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ భోపాల్‌లో నిర్వహించబడుతుంది. దీనితో పాటు, గిరిజన ప్రాంతాలు/ఆకాంక్ష జిల్లాల నుండి మహిళల కథనాలను హైలైట్ చేస్తూ మార్చి 4న ఆన్‌లైన్ సోషల్ మీడియా యాక్టివిటీ నిర్వహించబడుతుంది.

7 మార్చి 2022న, ఒసీఐఆఅమరియు జబిఐఆఅ భారతదేశం సంయుక్తంగా 'కన్యా శిక్ష ప్రవేశ్ ఉత్సవ్' పేరుతో 'బ్యాక్ టు స్కూల్' క్యాంపెయిన్ ప్రారంభించబడతాయి, ఇది బడి బయట ఉన్న బాలికలను మద్దతు ఇవ్వడంపై దృష్టి సారిస్తుంది.

చివరి రోజున, అంటే 8 మార్చి 2022న, రెండు ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి - నారీ శక్తి పురస్కారం మరియు అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల నుండి మహిళా పోలీసు ప్రతినిధుల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశం.

ఈ ఈవెంట్‌లు మహిళల అసాధారణ చర్యలను గుర్తిస్తాయి మరియు భారతదేశం మొత్తం లింగ సమానత్వం ముందుకు తీసుకెళ్లడానికి ఒక ఐక్య శక్తిగా విభిన్న ప్రేక్షకులను కలిసి నిలబడేలా చేస్తాయి.

'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' వారోత్సవాలు లింగ సమానత్వం, సమానత్వం మరియు మహిళా సాధికారత సాధించడంలో సాధించిన పురోగతిని జరుపుకునే సందర్భాన్ని సూచిస్తాయి.అయితే విజయాలను విమర్శనాత్మకంగా ప్రతిబింబిస్తాయి మరియు లింగ సమానత్వం కోసం మరింత ఊపందుకోవడానికి కృషి చేస్తాయి.

# ఇబ్రహీంపట్నంలో కాల్పుల కలకలం.. ఇద్దరు రియల్టర్లు మృతి

రంగారెడ్డి, మార్చి 1:జిల్లాలోని ఇబ్రహీంపట్నం పరిధిలోని కర్ణంగూడ వద్ద కాల్పులు కలకలం సృష్టించాయి. స్కార్పియో కారులో వెళ్తున్న ఇద్దరు రియల్టర్లపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో రియల్టర్ నవార్ శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, కోమటిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బీఎన్ రెడ్డిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు.

అయితే శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి కలిసి ఇబ్రహీంపట్నం పరిధిలోని లేక్ వ్యూస్‌కు సమీపంలో వెంచర్ వేసినట్లు వారి సన్నిహితులు తెలిపారు. అయితే ఈ ఉదయం ఆ వెంచర్‌లో బోర్ వేయించేందుకు వీరిద్దరూ వెళ్లినట్లు చెప్పారు. ఆ సమయంలోనే శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపినట్లు వారి సన్నిహితులు పేర్కొన్నారు. ఘటనాస్థలిని రాచకొండ సీపీ మహేశ్ భగవత్ పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.కాల్పులకు గల కారణం భూ



వివాదాలే అని తెలుస్తోంది. శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మట్టారెడ్డి కలిసి పటేల్‌గూడలో 22 ఎకరాల్లో ఓ వెంచర్ వేశారు. ఈ వెంచర్ విషయంలో మట్టారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి మధ్య గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. అయితే ఉదయం 5 గంటలకు ఇంట్లో నుంచి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి వెళ్లారు. మట్టారెడ్డి పిలవడం వల్లే వీరిద్దరూ బయటకు వెళ్లినట్లు వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భూ వివాదాల కారణంగానే మట్టారెడ్డి.. మిగతా ఇద్దరిపై కాల్పులు జరిపినట్లు మృతుడి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మట్టారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం అల్మాస్‌గూడ.

# ఏడుపాయల ఆలయానికి రూ.100 కోట్లు: మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి మార్చి 1(నేటినిజం ప్రతినిధి)::మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల దుర్గామాత జాతరను మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏడుపాయలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని చెప్పారు. ఏడుపాయల కు 100 కోట్ల రూపాయలు కేటాయించారని వెల్లడించారు. రూ.100 కోట్లతో ఏడుపాయల ఆలయం వద్ద ఫౌంటెన్స్ , క్వార్ట్జ్ లు ,ఇతర అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను సింగూర్ కు లింక్ చేయడం వల్ల ఏడుపాయల వద్ద నిరంతరం నీళ్లు ఉంటాయని మంత్రి హరీష్ చెప్పారు. గతంలో ఏడుపాయల వద్ద నీళ్ళ కోసం అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ కృషితో సింగూర్ కు నీళ్లు వస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరం



ప్రారంభించిన్నప్పుడు పనులు కానేకావు అని హేళన చేశారని మండిపడ్డారు. మల్లన్నసాగర్ అంటే జల ప్రవాహిని అని అన్నారు. మల్లన్నసాగర్ నీళ్ల తో మెదక్ జిల్లా ను సస్యశ్యామలం చేస్తామని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

# గవర్నర్ ప్రసంగం చేయాలని రాజ్యాంగంలోనే లేదు: మంత్రి ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 1:తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశంలో ఇప్పటివరకు ప్రజాస్వామ్యబద్ధంగా, హుందాగా జరిగాయని, ఇక ముందు కూడా ఇలాగే జరుగుతాయని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. ఎన్నో అంశాలపై సుదీర్ఘంగా, వివరణాత్మకంగా చర్చలు జరిగాయని, అధికార పక్షం కంటే ఎక్కువ సమయం విపక్షాలకు ఇచ్చామని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలా జరిగిన దాఖలాలు లేవన్నారు. మంగళవారం ఆయన టీఆర్‌ఎస్‌ఎల్పీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలను గవర్నర్ ప్రసంగంతో ప్రారంభించాలన్నది రాజ్యాంగంలోనే లేదన్నది తెలుసుకోవాలని విపక్షాలకు చురకలంటించారు.

దేశంలో ఎక్కడా జరుగని అభివృద్ధి తెలంగాణలో జరుగుతున్నదని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గవర్నర్ ప్రసంగం ద్వారా చెప్పించాలని అనుకున్నామని ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. అయితే, సాంకేతిక సమస్య వచ్చినందున రానున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉండటం లేదని తెలిపారు. గతంలో కూడా గవర్నర్ ప్రసంగం లేకుండా అసెంబ్లీ సమావేశాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 1970 లో, 1971 లో, 2013 లో జరిగిన సమావేశాల్లో గవర్నర్ ప్రసంగించలేదని వెల్లడించారు. అలాగే, 2003 డిసెంబర్ నెలలో జరిగిన పార్లమెంట్ సంయుక్త సమావేశంలో కూడా రాష్ట్రపతి ప్రసంగం లేదని చెప్పారు. సమావేశాలు ప్రోరోగ్ కానప్పుడు గవర్నర్, రాష్ట్రపతి ప్రసంగాలు లేకుండా చేయడమేంటని దాఖలైన రిట్‌ను సుప్రీంకోర్టు 2004లో కొట్టేసిందని తెలిపారు.

ఈ విషయాలేవీ తెలియని కొందరు విమర్శలు చేస్తున్నారని ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రోరోగ్ కాని సభకు గవర్నర్‌ను పిలిస్తే తప్పు అన్నది గమనించాలన్నారు. బడ్జెట్ సమావేశాలను గవర్నర్ ప్రసంగంతో ప్రారంభించాలని రాజ్యాంగంలోనే లేదని చెప్పారు. ప్రతి క్యాలెండర్ ఇయర్‌లో జరిగే కొత్త సెషన్స్‌లో గవర్నర్ ప్రసంగించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారని, ప్రస్తుత క్యాలెండర్ ఇయర్‌లో 8 సెషన్స్ జరిగినందున, అవి ప్రోరోగ్ కానందున ఇప్పుడు జరిగే సెషన్ పాత సెషన్‌కు కొనసాగింపు మాత్రమే అని గుర్తించాలన్నారు. ఇప్పుడు జరిగే బడ్జెట్ సెషన్ కొత్త క్యాలెండర్ ఇయర్‌లో జరిగే కొత్త సెషన్ కాదని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర, కర్నాటక, పాండిచ్చేరిలో జరిగిన ఉదంతాలను మరిచి రాష్ట్రంలోని బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. ఒకసారి వాటిని గుర్తుచేసుకుంటే మంచిదని హితవు పలికారు. రాజాసింగ్ రాజ్యాంగం గురించి మాట్లాడటం కన్నా పెద్ద జోక్ లేదని, ఆయనకు సమాధానం ఇచ్చే స్థాయి తనది కాదన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం తేలేని ఎంపీ సోయం బాపూరావు కూడా రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సమ్మక్క సారక్క జాతరకు కేంద్రం ఇచ్చింది బోడి రూ. 2 కోట్లు.. అదే కేసీఆర్ ప్రభుత్వం రూ. 400 కోట్లు ఖర్చుచేసిందని తెలిపారు. మహిళలు, గిరిజనుల గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. కేంద్రం నుంచి సమ్మక్క సారక్క జాతరకు పెద్ద మొత్తంలో నిధులు ఎందుకు ఇప్పించలేకపోయారని ప్రశ్నించారు.

రాజ్యాంగం అంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లెక్కలేదని మంత్రి ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. రాజ్యాంగబద్దంగా ఏర్పడిన తెలంగాణ పుట్టుకను పార్లమెంట్‌లోనే ప్రశ్నించిన ప్రధాని మోదీకి రాజ్యాంగంపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని, ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్న సంజయ్‌కు కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న బీజేపీ నేతలను మంత్రి హరీష్‌రావుకు చెప్పి పిచ్చాసుపత్రికి పంపిస్తామన్నారు.

# తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 1: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్.. స్టాలిన్‌కు ఫోన్ చేసి బర్త్ విషెష్ చెప్పారు. ఆయురారోగ్యాలతో కలకాలం సుఖ సంతోషాలతో జీవించాలని, తాను మరిన్ని విజయాలు సాధించాలని, కోరుకున్న లక్ష్యాలను స్టాలిన్ చేరుకోవాలని సీఎం కేసిఆర్ ఆకాంక్షించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్‌కు స్టాలిన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు - ఆటో ఢీ : బాలుడు మృతి, ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలు



అమరావతి, మార్చి 1:: కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామ సమీపంలోని ఆర్టీసీ బస్సు ఆటో ఎదురెదురుగా వస్తూ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో పునీత్ రెడ్డి (6) అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే కర్నూలులో నివాసముంటున్న నందికుంటకు చెందిన వారు కర్నూలు నుండి పింఛన్ తీసుకునేందుకు స్వగ్రామానికి వెళ్తున్నారు. శ్రీశైలం నుంచి కర్నూలు వెళుతున్న బస్సు కర్నూలు నుంచి కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి మహిళలు పింఛన్ తీసుకునేందుకు ఆటోలో ప్రయాణిస్తుండగా ఎదురెదురుగా బస్సు ఆటోలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బాలుడు పునీత్ రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, ఇద్దరు మహిళలు ఉమా మహేశ్వరి, ధనలక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బ్రాహ్మణ కొట్కూరు ఎస్ఐ ఓబులేష్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. తీవ్రంగా గాయపడిన మహిళలను, డ్రైవర్ ను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# భారీ భద్రతా లోపం - తాజ్ మహల్ మీదుగా ఎగిరిన విమానం- రంగంలోకి దిగిన ఏఎస్ఐ

న్యూఢిల్లీ, మార్చి 1:ఆగ్రాలోని తాజ్ మహల్ పై విమానం ఎగురుతోన్న వీడియో వెలుగులోకి వచ్చింది. దాంతో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) రంగంలోకి దిగింది. ఏఎస్ఐ కేసు దర్యాప్తు ప్రారంభించింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) నుంచి నివేదిక కోరింది. తాజ్ మహల్ వద్ద విమానం ఎగురుతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. విమానం తాజ్ మహల్ మీదుగా ఎగురుతున్న వీడియో 16 సెకన్ల నిడివితో ఉంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆకాశంలో గర్జిస్తూ తాజ్ మహల్ మీదుగా విమానం ఎలా బయటకు వచ్చిందో ఈ వీడియోలో స్పష్టంగా చూడొచ్చు. దీని కారణంగా, తాజ్ మహల్ కాంప్లెక్స్‌లో పర్యాటకులు ఎగురుతున్న విమానాన్ని చూసిన వారంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ 367వ ఉర్స్ రెండవ రోజున తాజ్ మహల్ మీదుగా విమానం ఎగురుతున్న ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశారు. షాజహాన్ యొక్క మూడు రోజుల ఉర్స్ ఉత్సవం ఆదివారం నుండి ప్రారంభమైంది. ఈ కేసులో, ఆగ్రా సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ రాజ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ..విమానం యొక్క వైరల్ వీడియో గురించి మేముంఅమోఈ అధికారుల నుండి వ్రాతపూర్వక నివేదికను కోరామన్నారు. నివేదిక వచ్చిన తర్వాత మేము సమాచారం అందిస్తామని చెప్పారు.

# ఆలయ భద్రతను సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ రాహుల్ హెగ్డే




రాజన్న సిరిసిల్ల, మార్చి 1:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర మహోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ద్వారా భక్తులతో పాటు ఆలయ భద్రతను సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి . ఎస్పీ రాహుల్ హెగ్డతో కలిసి మంగళవారం పర్యవేక్షించారు

# శివాలయంలోని మహిమగల గోపుర కలశం మాయం

తమిళనాడు, మార్చి 1:శివరాత్రి నాడే అపచారం జరిగింది. ఓ శివాలయంలోని ప్రధాన గోపురం పైన ఉండే పవిత్ర కలశం కనిపించకుండా పోయింది. దాదాపు 400 గ్రాముల బంగారం పూతతో ఉన్న ఈ కలశాన్ని దుండగులు ఎత్తికెళ్లినట్టు తెలుస్తోంది. దీంతో భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. 1500 సంవత్సరాల పురాతనమైన ఈ గుడిలోని గోపుర కలశాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు. బ్లాక్? మార్కెట్?లో అమ్మేందుకే ఎత్తుకెళ్లారేమో అని పోలీసులు అనుమానిస్తున్నారు

తమిళనాడు రాష్ట్రం కడలూరు జిల్లాలోని విరుధగిరీశ్వర ఆలయంలో ఆలయ గోపురంపై ఉన్న పవిత్ర కలశం మంగళవారం ఉదయం నుంచి కనిపించకుండా పోయింది. దీంతో భక్తులు షాక్‌కు గురయ్యారు. మూడు అడుగుల ఎత్తు ఉన్న ఈ కలశాన్ని 400 గ్రాముల బంగారంతో పూత పూసి నిర్మించారు. విరుధాచలంలోని విరుధగిరీశ్వర దేవాలయం దాదాపు 1500 సంవత్సరాల పురాతనమైనది. దీనిని అప్పట్లో చోళరాజులు నిర్మించారు. పుణ్యభూమి అయిన కాశీని సందర్శించే భక్తులకు ఈ ఆలయం పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది.

ఆలయ చరిత్రలో శైవ వంశానికి చెందిన సాధు కవులు, తిరుజ్ఞానస్బందర్, సుందరం, తిరువాసగర్ కూడా ఉన్నారు. ఆలయంలో కీర్తనలు ఆలపించారు. ఫిబ్రవరి 6న ఆలయంలో కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. కుంబాబిషెమాన్ అనేది దేవత యొక్క ఆధ్యాత్మిక శక్తులను సజాతీయత, సమన్వయం, ఏకం చేస్తుందని విశ్వసించే ఆలయ ఆచారం. కాగా, మంగళవారం మాయమైన కలశాన్ని గమనించిన భక్తులు షాక్‌కు గురయ్యారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి దర్యాప్తు చేపట్టారు. వీటిని భారత్ నుంచి అక్రమంగా తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించేందుకు దొంగిలించారా అనే కోణంలో కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.



# గవర్నర్‌ను అవమానించే ఉద్దేశం మాకు లేదు: హరీష్ రావు

హైదరాబాద్, మార్చి 1:గవర్నర్‌ను అవమానించే ఉద్దేశం తమకు లేదని మంత్రి హరీష్‌రావు అన్నారు. మహిళా గవర్నర్‌ను అవమానిస్తున్నారని బీజేపీ అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మండిపడ్డారు. రాజ్‌భవన్‌తో బీజేపీకి ఏం సంబంధం? అని ఆయన ప్రశ్నించారు. రాజ్‌భవన్‌కు కాషాయ రంగు ఎందుకు పూస్తున్నారు? అని ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. శాసనసభ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవని కూడా తెలియదా? అని ప్రశ్నించారు. కేసులు తమ మీద కాదు, మీ మీదే పెట్టాలని మంత్రి సూచించారు. ఇది కొత్త సెషన్ కాదన్న విషయం కూడా సంజయ్‌కు తెలియదని విమర్శించారు. సంజయ్ నీ పార్టీలో అసమ్మతి పెరిగిందని, ముందు అది సరిచేసుకోమని సూచించారు.

# రాజన్న దేవాలయంలో బండి సంజయ్‌కు ప్రొటోకాల్ వివాదం

హైదరాబాద్, మార్చి 1: రాజన్న దేవాలయంలో ఎంపీ బండి సంజయ్‌కు ప్రొటోకాల్ వివాదం చోటుచేసుకుంది. సంజయ్ వెంట భారీగా కార్యకర్తలు వచ్చారు. సంజయ్‌ను ఆలయం వెనక భాగం నుంచి తీసుకెళ్లేందుకు అధికారుల ప్రయత్నం చేశారు. మంత్రులకో రూల్, ఎంపీకో రూలా అంటూ బీజేపీ నేతలు మండిపడ్డారు. బీజేపీ నేతలు ప్రశ్నించడంతో అధికారులు వెనక్కి తగ్గారు. ప్రధాన ద్వారం గుండానే ఆలయంలోకి సంజయ్‌ను ఆలయ సిబ్బంది తీసుకెళ్లారు. ఓ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తిని అవమానిస్తారా అని బీజేపీ నేతల మండిపడ్డారు.

# మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పెద్దకర్మ - ఏపీ కేబినెట్ భేటీ వాయిదా




అమరావతి, మార్చి 1:ఏపీ కేబినెట్ భేటీ మార్చి 3న జరగాల్సింది. అయితే ఈ భేటీని మార్చి 7వ తేదీన కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రీసెంట్ గా మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. కాగా మేకపాటి గౌతమ్‌రెడ్డి పెద్దకర్మ దృష్ట్యా కేబినెట్ భేటీని వాయిదా వేస్తూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. మార్చి 7వ తేదీన అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ భారతి దంపతులు రాజ్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. దాదాపు అరగంట పాటు పలు అంశాలపై గవర్నర్, సీఎం చర్చించారు. త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ దృష్టికి తీసుకువచ్చి ఆయన అనుమతి తీసుకున్నారు. ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించాలని గవర్నర్‌ను ఆహ్వానించారు.

# లక్నోలోని సిహారి శివాలయంలో 'ప్రియాంకగాంధీ' ప్రత్యేక పూజలు

న్యూఢిల్లీ, మార్చి 1:లక్నోలోని సిహారి శివాలయంలో మహాదేవుని దర్శనం చేసుకున్నారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా. మహాశివరాత్రి సందర్భంగా క్యూలో నిలబడి దైవదర్శనం చేసుకున్నారు ప్రియాంక. అనంతరం సిద్ధార్థనగర్‌లో బహిరంగ సభలకు బయలుదేరారు. ప్రజలను కూడా కలుసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే నగరంలోని ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. మహాశివరాత్రి సందర్భంగా సోమవారం సాయంత్రం నగరంలోని ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయాల్లో మహాదేవునికి ఆకర్షణీయమైన అలంకరణ చేశారు. సందర్శన అనంతరం ఆలయం వెలుపల ప్రియాంక గాంధీ చిన్నారులతో సమావేశమయ్యారు. నేడు ఆమె ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఇక్కడి నుంచి సిద్ధార్థనగర్‌లోని బహిరంగ సభకు బయలుదేరారు.

# డాబర్ "వర్జిన్ కోకోనట్ ఆయిల్ మార్కెట్‌లోకి విడుదల




న్యూఢిల్లీ, మార్చి 1: భారతదేశంలోని ప్రముఖ ఆయుర్వేదిక్ నేచురల్ హెల్త్ కేర్ కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ కొబ్బరి నూనె మార్కెట్‌లో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ "వర్జిన్ కోకోనట్ ఆయిల్"ని ప్రారంభించినట్లు ప్రకటించింది. డాబర్ వర్జిన్ కొబ్బరి నూనె 100% సహజమైనది, దీనిని వంట కోసం ఉపయోగించవచ్చు సాంప్రదాయకంగా స్కిన్, హెయిర్ హెల్త్ కోసం, మసాజ్ ఆయిల్‌గా కూడా ఉపయోగించబడుతుంది. ధర రూ. 500 ఎమ్ఎల్ కోసం 399, ఇది దేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన అమెజాన్ అందుబాటులో ఉంది. లాంచ్‌ను ప్రకటిస్తూ, డాబర్ ఇండియా లిమిటెడ్ ఇ-కామర్స్ బిజినెస్ హెడ్ మిస్టర్ స్మేర్త్ ఖన్నా మాట్లాడుతూ "ప్రతి ఇంటి ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల మేము నిబద్ధతలో కొత్త డాబర్ వర్జిన్ కొబ్బరి నూనెను అభివృద్ధి చేసాము. వినియోగదారుల జనాభా మరియు భవిష్యత్తు ట్రెండ్ విశ్లేషణపై పరిశోధన. ఇది కోల్డ్ ప్రెస్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడింది., ఇది కొబ్బరికాయల సహజ మంచితనం, కీలక పోషకాలు, గొప్ప సువాసన స్వచ్ఛమైన రుచిని అందిస్తుంది. ఇందులో మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ ఉంటుంది, ఇది సులభంగా జీర్ణమై సహాయపడుతుంది. బరువు నిర్వహణలో మరియు జీవక్రియను నియంత్రించడంలో సహాయపడటానికి ప్రసిద్ధి చెందింది. ఆరోగ్యకరమైన ఆహారం కోసం వారి వంట జాబితాలో భాగంగా కొత్త ఉత్పత్తిని మిలియన్ల మంది ఇష్టపడతారని మేము విశ్వసిస్తున్నాము, కానీ వారి చర్మం మరియు జుట్టు సంరక్షణ దినచర్యకు కూడా గొప్ప ఎంపిక అవుతుంది. "దీనిని అమెజాన్.ఇన్‌లో మా కస్టమర్‌ల కోసం 'డాబర్ కోల్డ్ ప్రెస్డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్'ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో ఆలయాలకు పునర్వైభవం : మంత్రి సత్యవతి



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కురవి శ్రీ భద్రకాళి ఆలయాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ సందర్శించారు. తన కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి కురవిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు. కురవి వీరభద్ర స్వామి వారికి బంగారు కొరమీసాలు, భద్రకాళి అమ్మవారికి బంగారు ముక్కుపుడక సమర్పించారు. ఈ రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో చూడాలని, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. కురవి ఆలయాన్ని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తెలంగాణ వస్తే ఈ ఆలయానికి వచ్చి వీరభద్ర స్వామి వారికి బంగారు కోరమీసాలు, భద్రకాళి అమ్మవారికి ముక్కుపుడక చెల్లిస్తానని మొక్కుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ వచ్చాక మొక్కులు చెల్లించారని, కురవి దేవాలయ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు.

సీఎం కేసీఆర్ గారు కేటాయించిన నిధులతో ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి కురవి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. కురవి ప్రాంతాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ఇక్కడ హరిత హోటల్ నిర్మించాలని ఇప్పటికే సీఎం కేసీఆర్ గారిని కోరినట్లు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో కైలాస్ భవన్ పేరుతో గెస్ట్ హౌస్ ఉండేదని, హరిత హోటల్ నిర్మాణంతో ఈ ప్రాంతానికి పునః వైభవాన్ని తీసుకొస్తామన్నారు. ఈ ప్రాంతానికి సీఎం కేసీఆర్ వచ్చినప్పుడు ఇచ్చిన మాటను మూడేళ్లలోనే నెరవేర్చారని, ఈ ప్రాంతంలో కాలేశ్వరం జలాలతో రెండు పంటలు పండిస్తూ సుభిక్షంగా ఉందన్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చి, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా కోరుకున్నారని చెప్పారు. అనంతరం, కురవి జాతరలో తన మనవరాలు కియారా రాథోడ్ కు పీకలు కొనిపించి, వాటిని ఊదుతూ మంత్రి సత్యవతి రాథోడ్ సంతోషపడ్డారు.

# దేశంలో ఎక్కడలేని అభివృద్ధి తెలంగాణలో జరుగుతోంది: మంత్రి వేముల

హైదరాబాద్, మార్చి 1: బీజేపీ నేతలు రాజ్యాంగంపై, అసెంబ్లీ సమావేశాలపైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సమావేశాలు అత్యంత అర్ధవంతంగా జరిగుతాయని అన్నారు.

దేశంలో ఎక్కడలేని అభివృద్ధి తెలంగాణలో జరుగుతోందన్నారు. ఇంత అభివృద్ధిని గవర్నర్ ప్రసంగంతో చెప్పించాలని తాము ఎందుకు అనుకోమని, టెక్నికల్ సమస్య వచ్చింది కాబట్టే రేపటి బడ్జెట్ సమావేశంలో గవర్నర్ ప్రసంగం ఉండటం లేదని వివరించారు.

1971లో 2013లో కూడా గవర్నర్ ప్రసంగం లేకుండా సమావేశాలు జరిగాయని మంత్రి వేముల తెలిపారు. 2004లో పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు జరిగాయని, దీనిపై రామ్‌నాథ్ అతవాలే సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తే కోర్టు కొట్టేసిందన్నారు. ప్రొరోగ్ కానీ సమావేశాలకు గవర్నర్‌ను పిలవడం తప్పని, బడ్జెట్ సమావేశాలను గవర్నర్ ప్రారంభించాలని కూడా రాజ్యాంగంలో లేదన్నారు. కొత్త క్యాలండర్ ఇయర్‌లో కొత్త సమావేశాలను మాత్రమే గవర్నర్ ప్రారంభించాలని ఉందన్నారు.

2021 సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాలు ప్రొరోగ్ కాలేదని, ఈ సమావేశాలు దానికి కొనసాగింపు మాత్రమేనన్నారు. ఈ క్యాలండర్ ఇయర్‌లో ఇది కొత్త సమావేశం కాదు కాబట్టి గవర్నర్‌ను పిలువాల్సిన అవసరం లేదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.


# రాజన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్





రాజన్న సిరిసిల్ల, మార్చి 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కిరణ్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ,తెలంగాణా సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ జెడ్పీ చైర్మన్ న్యా కొండ అరుణ , శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి జాతర మహోత్సవం నైపథ్యంలో పట్టువస్త్రాలు సమర్పించారు అనంతరం మంత్రులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అద్దాల మండపంలో మంత్రులకు ఎమ్మెల్యే రమేశ్ బాబు శాలువాతో సన్మానించిఅనంతరం స్వామివారిని రాజన్న ఫోటో మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలోదేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆలయ ఈవో రమాదేవి ,మాజీ మార్కు ఫెడ్ చైర్మన్ బాపు రెడ్డి ,జెడ్.పి.టీ.సీలు, ఎంపీపీలు,కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11కు వాయిదా పడ్డ జీఆర్‌ఎంబీ భేటీ.. గెజిట్ అమలు చేయాలని పట్టుబడుతున్న కేంద్రం




హైదరాబాద్, మార్చి 1:గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం మార్చి 11వ తేదీకి వాయిదా పడింది. వాస్తవానికి మార్చి నాలుగో తేదీన్నే ఈ సమావేశం జరగాల్సి ఉంది. అయితే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అదే రోజు పోలవరం పర్యటనకు వస్తున్నారు.

ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జల సౌదలోని జరగాల్సిన భేటీ వాయిదా పడింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు, ఇరిగేషన్ ఈఎన్సీలకు జీఆర్‌ఎంబీ మెంబర్ సెక్రెటరీ బీపీ పాండే సోమవారం లేఖ రాశారు. గోదావరి నదీపై ప్రాజెక్టుల నిర్వహణను బోర్డు కు అప్పగించాలని ఇరు రాష్ట్రాలను జీఆర్‌ఎంబీ కోరుతోంది.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్‌ను అమలు చేయాలని పట్టుబడుతోంది.

అయితే గోదావరి నదీపై ఏపీ, తెలంగాణ మధ్య ఉమ్మడి ప్రాజెక్టులు లేనందున జీఆర్‌ఎంబీ బోర్డు అవసరం లేదని తెలంగాణ తేల్చి చెబుతోంది. పూర్తిగా తెలంగాణ అవసరాలకే ఉద్దేశించి, డిజైన్ చేసిన ఆరు సాగునీటి ప్రాజెక్టుల డీపీఆర్‌లను ఆమోదించాలని బోర్డుతోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. గోదావరి ప్రాజెక్టులపై సమర్పించిన డీపీఆర్‌లపై జీఆర్‌ఎంబీ కొర్రీలు పెట్టడాన్ని తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 11న జరగాల్సిన జీఆర్ ఎంబీ బోర్డు సమావేశం లో వాడీ వేడీ చర్చలు జరిగే అవకాశం ఉందని తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# భవిష్యత్ భారతానికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిద్దాం: వెంకయ్యనాయుడు



అమరావతి, మార్చి 1:విద్యతోపాటు ఉన్నత విలువలను ఒంట బట్టించుకున్నప్పుడే విద్యార్థులు వారి జీవితాల్లో విజయాలు సాధింగలరని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు దిశానిర్దేశం చేశారు.

వీటితోపాటు క్రమశిక్షణ, చిత్తశుద్ధి, నైతికత, దేశభక్తి పెంపొందించుకోవడం ద్వారా ఉన్నతస్థానాలకు చేరుకోగలమని ఆయన చెప్పారు.

మంగళవారం గుంటూరులోని పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

సమాజం, దేశ పురోగతికి విద్యార్థులకు సరైన విద్యనందించడం బలమైన పునాదులు వేస్తుందని వెంకయ్యనాయుడు చెప్పారు. విద్య వ్యక్తిని విజ్ఞానవంతుడిగా చేయడం తోపాటు సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరుడిగా మలుస్తుందని పేర్కొన్నారు. దేశానికి నాయకత్వం వహించే సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యంగా, యువతకు జాతీయ భావాలు నూరిపోసి, నైపుణ్యం, లక్ష్యం, చిత్తశుద్ధి ఉన్న దేశభక్తులుగా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు.

స్వచ్ఛభారత్, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వ్యతిరేక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ వంటి వాటి పట్ల జాగృతం చేయాలన్నారు.

ప్రపంచంలో ఉన్న అన్ని భాషలు నేర్చుకోండి, కానీ మాతృభాషను మాత్రం మర్చిపోవద్దని సూచించారు. రేపటి ప్రపంచం మీరు ఎవరని ప్రశ్నిస్తే, మీ మాతృభాషే మీకు సమాధానాన్ని చూపుతుందన్నారు.

పాటిబండ్ల సీతారామ య్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉన్నదన్న ఉపరాష్ట్రపతి.. 'మానవ సేవే మాధవ సేవ' అని త్రికరణ శుద్ధిగా నమ్మి, జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన మహోన్నత దేశభక్తుడిగా పాటిబండ్ల జీవితం గురించి విద్యార్థులకు తెలియజెప్పారు.

ఆయన జీవితాన్ని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముందు పాఠశాల ఆవరణలో స్మృతి చిహ్నాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, మొక్కను నాటి నీరు పోశారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, నాబార్డ్ చైర్మన్ చింతల గోవిందరాజులు, పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల అధ్యక్షుడు గంటా సుబ్బారావు, కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల, మార్చి 1:(నేటినిజం ప్రతినిధి):మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరస్వామిని రాజన్న ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూమహాశివరాత్రి సందర్భంగా శివుని అనుగ్రహం ప్రజలపై ఉండాలని నియోజకవర్గం ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పరమ శివునికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్వామివారి దయతో కరుణ మహమ్మారిని పూర్తిగా తగ్గుముఖం పట్టాలని' రాజన్న మనస్ఫూర్తిగా కోరుకున్నమని అన్నారు. వారి వెంట నాయకులు సంగీత శ్రీనివాస్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ,కేదరి రాజు , అది కార్తీక్ ,కనికరపు రాకేశ్ తదితరులు ఉన్నారు

# మహాశివుడిని దర్శించుకున్న మంత్రి అల్లోల, విప్ బాల్క.. ఘనంగా వేలాల జాతర..



హైదరాబాద్, మార్చి 1:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలం వేలాల గ్రామంలోని ప్రఖ్యాత సుప్రసిద్ధ శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్, రాష్ట్ర ప్రభుత్వం బాల్క సుమన్ లు దర్శించుకున్నారు. మంగళవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాల జాతర ఘనంగా నిర్వహించారు. మంత్రి,ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు.సమర్పించిన టీటీడీ దేవస్థానం



రాజన్న సిరిసిల్ల, మార్చి 1:(నేటినిజం ప్రతినిధి):దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని తిరుమల తిరుపతి దేవస్థానం వారు స్వామివార్లకు మేళతాళాల మధ్య పట్టు వస్త్రాలను సమర్పించారు . ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి అర్చక స్వాములు , ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ , టీటీడీ ఈవో మోహన్ రాజ్ వేద పారాయణ దారులు సూ ర్యనారాయణ శాస్త్రి, జితిష్ , రాజన్న ఆలయ ఈవో రమాదేవి , కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ , ఆలయ అధికారులు ఉన్నారు . .

# శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీ బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల, మార్చి 1:(నేటినిజం ప్రతినిధి): దక్షిణకాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం కరీంనగర్ ఎంపీ , రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు . అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం తో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు . వారి వెంట రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్ , బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , పట్టణ బిజెపి అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు , వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం , బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు సం టి మహేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com